క్లుప్తంగా

ప్రజా సంక్షేమమే లక్ష్యం



మాట్లాడుతున్న అభయ్‌పాటిల్

సిరిసిల్లటౌన్: ప్రజా సంక్షేమమే బీజేపీ ప్రధాన లక్ష్యమని ఆపార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి, కర్ణాటక బెల్గాం ఎమ్మెల్యే అభయ్‌పాటిల్ అన్నారు. సోమవారం బీజేపీ సంస్థాగత ఎన్నికల నిర్వహణపై ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో కార్యకర్తలు, నాయకులతో మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, రేగుల మల్లికార్జున్, మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, ఆడెపు రవీందర్, సంతోష్‌రెడ్డి, గరిపెల్లి ప్రభాకర్ పట్టణ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ధనుర్మాసోత్సవాలు



సిరిసిల్లటౌన్: శ్రీశాల వెంకన్న క్షేత్రంలో పవిత్ర ధనుర్మాసోత్సవాలు అంగరంగ వైభవంగా ఆరంభమయ్యాయి. ఉదయం 6 గంటలకు సేవాకాలం, విశేష ఆరాధన నిర్వహించారు. అనంతరం భక్తులు జైశ్రీమన్నారాయణ శరణాగత దీక్షలు స్వీకరించారు. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు తిరుప్పావై ప్రవచనాలను శ్రీమాన్ సందుగ వేణు మాధవాచార్యులు ప్రబోధించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో మారుతిరావు, ఏఈవో పీసరి రవీందర్, ప్రధాన అర్చకుడు కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

4న జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

సిరిసిల్లటౌన్: తెలంగాణ సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌ను జనవరి 4న నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి బి.జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను సోమవారం విడుదల చేశారు. పాఠశాల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ఈనెల 17న, మండలస్థాయిలో 30న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో ఎంపికైన వారికి రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ జనవరి 21న ఉంటుందని తెలిపారు. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా అధ్యక్షుడు రెడ్డి రవి, ప్రధాన కార్యదర్శి కె.రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాస్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అనుపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి కబడ్డీ సెలక్షన్, టోర్నమెంట్ మంగళవారం నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సింగారపు తిరుపతి తెలిపారు. క్రీడాకారులు ఉదయం 9 గంటలకు హాజరుకావాలన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 27న జనగామలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

మోడల్‌స్కూల్ వద్ద బస్సులు నిలపాలి



డీఎంకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ముస్తాబాద్: నామాపూర్ మోడల్‌స్కూల్ వద్ద సిద్దిపేట ఆర్టీసీ బస్ డిపో బస్సులను ఆపాలని డిపో మేనేజర్‌కు సోమవారం విజ్ఞప్తి చేసినట్లు ఎన్ఎస్‌యూఐ సిరిసిల్ల నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భానుకుమార్ తెలిపారు. బస్సులను ఆపకపోవడంతో విద్యార్థులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిద్ది పేట డిపో బస్ డ్రైవర్లు, కండక్టర్లకు నామాపూర్ మోడల్‌స్కూల్ వద్ద బస్సులను నిలిపేలా ఆదేశాలు జారీ చేయాలని కోరామన్నారు. దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారన్నారు. నవీన్‌గౌడ్, వంశీ, నవీన్ తదితరులున్నారు.

25న సమావేశం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్ శివారులోని సింగసముద్రం ఆయకట్టు రైతుల సమావేశం ఈనెల 25 ఏర్పాటు చేసినట్లు కనెక్టింగ్ కాలువల చైర్మన్ ఒగ్గు బాల్‌రాజు, మాజీ సర్పంచులు కొండాపురం బాల్‌రెడ్డి, మేడిపల్లి దేవానందం సోమవారం తెలిపారు. అదే రోజు సింగసముద్రం నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు. అప్పటివరకు రైతులు ఉపాధిహామీ పథకం కింద ఎక్కడైన కాలువల పూడికతీత పూర్తి కాకుంటే చేయించుకోవాలన్నారు. నీటి విడుదల రోజు ఆయకట్టు రైతులు అందుబాటులో ఉండాలని కోరారు.





'ప్రకృతి వనం'లో ఎండుతున్న మొక్కలు

చందుర్తి : మండలకేంద్రంలోని పల్లె ప్రకృతి వనంలో పూలమొక్కలు ఎండిపోతున్నాయి. ఆహ్లాదం పంచే ప్రకృతి వనంలో ఎటూ చూసినా ఎండిన మొక్కలే దర్శనమిస్తున్నాయి. ఎప్పటికప్పుడు వాటి నిర్వహణను చూసుకోవాల్సి గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంతోనే అధ్వానంగా మారిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండల ప్రత్యేకాధికారి దృష్టిసారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఎంపీడీవో జయశీలకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

బోయినపల్లి: ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో భీమ జయశీలకు కార్మికులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనం రూ.18 వేలు చేయాలని, జీవో 51 సవరించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం మంగళవారం చేపట్టే చలో హైదరాబాద్ విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అక్కెనపెల్లి లక్ష్మణ్, సంతపురి సుమన్, సుమతి, ర్యాకం మల్లేశం, శ్రీదర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ సిబ్బంది

ఎల్లారెడ్డిపేట: తక్కువ ప్రీమియంతో ప్రభుత్వం అందిస్తున్న పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై బీమా పథకాలను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని లీడ్ బ్యాంక్ ఆఫీస్ ఎఫ్‌ఎల్‌సీ వెంకటరమణ అన్నారు. మండలంలోని రాజన్నపేటలో సోమవారం గ్రామస్థాయి జన సురక్ష ప్రచారంలో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బీమా పథకాలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా రూ.2లక్షల ప్రమాదబీమా వర్తించేందుకు ఏడాదికి కేవలం రూ. 20 మాత్రమే చెల్లించాలన్నారు. దీనికి వయోపరిమితి 18నుంచి 70 ఏళ్లవరకు ఉంటుందన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన కింద రూ.436 చెల్లించాలన్నారు. వయోపరిమితి 18 నుంచి 50ఏళ్ల వరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముక్క శంకర్, గ్రామ కార్యదర్శి, గ్రామస్తులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

26న సీపీఐ శతాబ్ది ఉత్సవాలు



మాట్లాడుతున్న గుంటి వేణు, తదితరులు

బోయినపల్లి: ఈనెల 26న జరిగే సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా వాడవాడలా ఎర్ర జెండా రెపరెపలాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జిల్లా కార్యవర్గ సభ్యుడు మీసం లక్ష్మణ్ పేర్కొన్నారు. మండలంలోని కొత్తపేటలో సీపీఐ సభ్యత్వ నమోదు సోమవారం ప్రారంభించారు. గ్లోబలైజేషన్, లిబరలైజేషన్‌లకు వ్యతిరేకంగా పోరాడిన పార్టీ సీపీఐగా పేర్కొన్నారు. కార్మికులు, కర్షకులు, అన్ని వర్గాల వారు సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో పా ల్గొని విజయవంతం చేయాలని కోరారు. కొత్తపేట గ్రామ నాయకులు వెంకటి, బాబాయ్, రాజవ్వ, నర్సయ్య, అనిల్, ప్రశాంత్, రింజిత్, ప్రేమ్‌కుమార్ ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



క్రీడాదుస్తులు పంపిణీ చేస్తున్న ప్రభాకర్

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ చిలుక ప్రభాకర్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు హరినందన్ రెడ్డి, లక్ష్మీరాజం, యూత్ కాంగ్రెస్ నాయకులు కొమ్ము మహేందర్, కోడం ప్రసాద్, పరశురాం, ఆంజనేయులు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానాకు తాళం



ఇల్లంతకుంట : సరైన వసతులు లేక పల్లె దవాఖానకు తాళం వేసి ఉద్యోగులు ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం పక్కన పల్లె దవాఖన నిర్మించారు. కొన్ని రోజులు సిబ్బంది అందులో విధులు నిర్వహించగా విద్యుత్ సౌకర్యం, నీటి సరఫరా లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తాయి. దీంతో పల్లె దవాఖానకు తాళంవేసి పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శరణ్యను ఈ విషయమై వివరణ కోరగా పల్లె దవాఖానాలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

విద్యార్థులకు అభినందన



ఎల్లారెడ్డిపేట: సీఎం క్రీడాపోటీల్లో భాగంగా మండల స్థాయిలో జరిగిన ఖోఖో క్రీడలో జిల్లాస్థాయికి ఎంపికైన జెడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాల విద్యార్థులు దీక్షిత, మధుప్రియ అలేఖ్య, జాస్విని, వర్షిని, నిహారిక, జ్యోతిలను పాఠశాల హెచ్‌ఎంలు గరుగుల కృష్ణహరి, ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్ అభినందించారు. ఉపాధ్యాయులు సిద్దంశెట్టి శ్రీనివాస్, కదిర శ్రీనివాస్, వేణుగోపాలరావు, లక్ష్మణ్, షేక్ బాబు, ఉదయశ్రీ, శ్రీధర్, రవీందర్, ప్రేమ్‌సాగర్, వెంకటరమణ పాల్గొన్నారు.

సకాలంలో హాజరుకావాలి

రుద్రంగి: రుద్రంగి రైతువేదికలో మంగళవారం నిర్వహించే రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్‌లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఏవో ప్రియదర్శిని ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి పంటలో సస్య రక్షణ చర్యలపై సూచనలందించనున్నట్లు చెప్పారు. రైతులు సకాలంలో హాజరై అనుమానాలు నివృత్తి చేసుకోవాలని కోరారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో సోమవారం భక్తుల సందడి కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	02	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	04	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	02	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	03	448
పార్వతీపురం స్పెషల్	04	672
పార్వతీపురం సాధారణ	06	336

- వేములవాడ

జోలపాట పాడి.. ఆడించి



వేములవాడ: రెండో రోజు గ్రూప్– 2 పరీక్షలు జరగగా ముస్తాబాద్‌కు చెందిన దివ్య తన రెండునెలల చిన్నారితో పట్టణంలోని ధార్మిక డిగ్రీ కళాశాల సెంటర్‌లో పరీక్ష రాసేందుకు వచ్చింది. చిన్నారిని నానమ్మ ఎత్తుకోగా గుక్కపట్టి ఏడ్చింది. పరీక్షా కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న మహిళా హోంగార్డు శహనాజ్ ఆ చిన్నారిని ఎత్తుకుని లాలించింది. అనంతరం పరీక్ష ముగిసిన తర్వాత బయటకు వచ్చిన దివ్య శహనాజ్‌కు కృతజ్ఞతలు తెలిపింది. మహిళా హోంగార్డును సీఐ వీరప్రసాద్, ఎస్సై అంజయ్య అభినందించారు.

బీఆర్‌ఎస్ నాయకుల పరామర్శ



మల్లికార్జున్‌ను పరామర్శిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సిరిసిల్లటౌన్: సాక్షి సిరిసిల్ల సీనియర్ జర్నలిస్ట్, ఆర్సీ ఇన్‌చార్జి పూరడి మల్లికార్జున్ తల్లి పూరడి రామవ్వ ఇటీవల మృతిచెందగా సోమవారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పరామర్శించారు. బావుసాయిపేటలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పూరడి రామవ్వ చిత్రపటానికి పూలమాల వేశారు. అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ మురళి, ఉపాధ్యక్షుడు ఎండీ సత్తార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేశ్,తదితరులున్నారు.

కోనరావుపేట: బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు పూరడి మల్లికార్జున్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇక్కడ సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు రాఘవరెడ్డి, బండ నరసయ్య, మామిడాల ప్రభాకర్, మంతెన సంతోష్, గంగాధర్, యూసఫ్, శ్రీనివాస్, చీటి సంధ్య, పల్లం నర్సయ్య, శివతేజరావు తదితరులున్నారు

'కోడెల బాధ్యులపై చర్యలు తీసుకోవాలి'

వేములవాడ : రాజన్న గోశాల నుంచి అక్రమంగా తరలించిన కోడెలు కబేళాలకు తరలినట్లు రుజువైందని, ఇందుకు బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని చేసినట్లు బీజేపీ పట్టణశాఖ అధ్యక్షుడు రేగుల సంతోష్‌బాబు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



స్తంభాలు ఏర్పాటు చేయిస్తున్న మారం కుమార్

వేములవాడ: పట్టణంలోని 4వ వార్డులో కౌన్సిలర్ మారం కుమార్ ఆధ్వర్యంలో సెస్ సిబ్బంది విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయించారు. ఆయా కాలనీవాసులు కౌన్సిలర్‌కు, సెస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. దీంతో అరగంటపాటు గాంధీనగర్, జాత్రాగ్రౌండ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందిని సెస్ ఏఈ సిద్ధార్థ తెలిపారు.

22న ప్రమాణస్వీకారం

వేములవాడరూరల్: ఈనెల 22న వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారం చేయనున్నారు. నవంబర్ 22న 18 మందితో మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. నెలరోజుల తర్వాత పాలకవర్గం అధికారికంగా మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకు కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కుల బహిష్కరణ చేసిన ఎనిమిది మందిపై కేసు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన అల్లం శ్రీకాంత్‌ను కుల బహిష్కరణ చేసిన సంఘటనలో ఆ కుల పెద్దమనుషులు 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ సోమవారం రాత్రి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు. అల్లం శ్రీకాంత్‌ను వ్యక్తిగత కక్షలతో మున్నూరుకాపు సంఘం కులం నుంచి బహిష్కరించారని బాధితుడి ఫిర్యాదుతో బాద రమేశ్, బండారి బాల్‌రెడ్డి, నంది కిషన్, ఎడపల్లి కిరణ్, సల్వాల శ్రీనివాస్, అల్లం లక్ష్మణ్, బాద రాజు, ఎడపల్లి పర్శరాములుపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

నూతన కార్యవర్గం

తంగళ్లపల్లి: జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా ఎగుర్ల కరుణాకర్, ఉపాధ్యక్షుడిగా బండి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డి రాజశేఖర్, కార్యదర్శులుగా ఎగుర్ల కనకరాజు, అవురగొండ ప్రశాంత్‌కు నియామక పత్రాలు అందజేశారు.



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని పాత బస్టాండ్‌లో రోడ్డుపై ఏర్పాటు చేసిన కప్ సాసర్ రైలింగ్‌తో ప్రమాదాలకు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిరిసిల్ల– కామారెడ్డి ప్రధాన రహదారిపై వందమీటర్ల పొడవు, 15 మీటర్ల వెడల్పుతో ఇనుప చువ్వల మధ్య కప్ సాసర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో వీర్నపల్లి, సిరిసిల్ల, కామారెడ్డి నుంచి వాహనాలు వెళ్లేటప్పుడు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాత బస్టాండ్‌లో వాహనాలు ఆగి ఉన్నప్పుడు వేరే ఇతర వాహనాలు వెళ్లే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : సత్తయ్య, ఎంపీడీవో, ఎల్లారెడ్డిపేట: ఫోన్ నంబర్: 998 977 3073

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

సమ్మెలో కేజీబీవీ ఉపాధ్యాయులు



ఇల్లంతకుంట: కేజీబీవీ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది సమ్మెలో పాల్గొనడంతో విద్యార్థుల చదువు అటకెక్కింది. మండలంలోని కేజీబీవీ పాఠశాల సిబ్బంది, మండల విద్యాధికారి కార్యాలయ సిబ్బంది ఈనెల 10వ నుంచి జిల్లాకేంద్రంలో నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నారు. కేజీబీవీలోని 12 మంది ఉపాధ్యాయులు, పదిమంది బోధనేతర సిబ్బంది సమ్మెలో ఉన్నారు. పాఠశాలలో 207 మంది విద్యార్థులు ఉన్నారు. వారం రోజులుగా బోధన లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మరో మూడునెలల్లో పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. పాఠశాలను మండల విద్యాధికారి సీహెచ్ శ్రీనివాస్ గౌడ్ సోమవారం సందర్శించి పరిస్థితిని జిల్లా విద్యాధికారికి వివరించారు

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు



చందుర్తి : పోలీసుల అదుపులో మాజీ సర్పంచులు



తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచులు

చందుర్తి: మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు పెండింగ్ బిల్లుల కోసం అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్తున్నారన్న సమాచారంతో పోలీసులు సోమవారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నారు. మూడపల్లి, రామన్నపేట, జోగాపూర్ మాజీ సర్పంచులు చిలుక అంజిబాబు, అంజయ్య, మ్యాకల పర్శరాములు, తదితరులను అదుపులోకి తీసుకొని మధ్యాహ్నం వదిలేశారు.

తంగళ్లపల్లి: పెండింగ్ బిల్లులు చెల్లించాలనే డిమాండ్‌తో చలో అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్తున్నారన్న సమాచారంతో రాష్ట్ర మాజీ సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షుడు మాట్ల మధును తంగళ్లపల్లి పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో జిల్లా మాజీ సర్పంచుల జేఏసీ ఉపాధ్యక్షురాలు గణప శివజ్యోతి, సురభి నవీన్ రావు తదితరులు ఉన్నారు.

అస్తవ్యస్తంగా డ్రైనేజీ..



ఇల్లంతకుంట : మండలకేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కాలనీలో దాదాపు 60 కుటుంబాలు నివాసముంటున్నాయి. రూ.25 లక్షలతో సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించారు. ఇళ్లపక్కన డ్రైనేజీ కాలువల్లోని మురుగునీటిని కాలనీ చివర ఉన్న ప్రాంతంలో ఇంకుడు గుంత తవ్వి అందులోకి మళ్లించారు. కానీ భూయజమాని ఇంకుడుగుంతకు అభ్యంతరం తెలిపి మురుగునీరు రాకుండా నిలుపుదల చేశాడు. అప్పటినుంచి డ్రైనేజీల్లోనే మురుగునీరు నిలవడంతో దుర్గంధం వ్యాపించి రోగాలబారిన పడుతున్నామని వారు వాపోతున్నారు. రెండునెలల క్రితం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కాలనీలో పర్యటించగా సమస్యను విన్నవించారు. అయినా ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని, వెంటనే పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

విద్యార్థులకు సన్మానం



ఎల్లారెడ్డిపేట: వేములవాడలో జరిగిన సైన్స్‌ఫెయిర్‌లో మండలంలోని రాజన్నపేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు శ్రావణి, శివ, సంజన ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. విద్యార్థులను మాజీ సర్పంచ్ శంకర్ సోమవారం సన్మానించారరు. విద్యార్థులు భవిష్యత్‌లో మరిన్ని పరిశోధనలు చేయాలని మాజీ సర్పంచ్ కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ' ఇళ్ల సర్వే



ఓబులాపూర్‌లో సర్వే చేస్తున్న అధికారుల

తంగళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరా లను సర్వేచేశారు. దరఖాస్తు చేసుకున్న వారి ని వాసాలకు వెళ్లి ధ్రువీకరణ పత్రాలు పరిశీలిస్తున్నారు.